RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 181 శుక్రవారం, మే 02 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7382966665
7382566600

# కార్మికుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

## మే డే విషెస్ తెలిపిన సీఎం రేవంత్





**హైదరాబాద్:**నేడు అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా ప్రభుత్వ పాలనలో మే డే స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరించిందని పేర్కొ న్నారు. కార్మికులకు గౌరవం, సమానత్వం కల్పిం చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలి పారు.అంతే కాకుండా రాష్ట్ర అభివృద్ధిలో కార్మి కులే అసలైన భాగస్వాములని, వారి శ్రేయస్సు కోసమే కొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొం దిస్తు న్నామని సీఎం తెలిపారు. నూతన పారిశ్రామిక విధానం ఉత్పత్తి, సేవారంగాల బలోపే తానికి తోడ్పడుతుందని, ప్రపంచ స్థాయిలో ప్రశంసలు పొందుతోందని చెప్పారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వ చర్యల్ని గుర్తు చేసిన సీఎం.. అసంఘటిత రంగ గిగ్ వర్కర్ల కోసం రూ. 5 లక్షల ప్రమాద బీమా అమలులో ఉందని తెలిపారు. త్వరలోనే తెలంగాణ గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్స్ సంక్షేమ బిల్లు - 2025 ను ప్రవేశపెడతామని ప్రకటించారు. అంతే కాకుండా గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ కార్మికుల కోసం 'ప్రవాసీ ప్రజావాణి' అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని సీఎం తెలిపారు. ఆయా దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని పేర్కొన్నారు.మరోవైపు చేనేత రంగాన్ని ఆదుకునేందుకు రుణమాఫీ అమలు చేశామని పేర్కొన్న సీఎం, ప్రభుత్వ శాఖల్లో వున్న పెండింగ్ కారుణ్య నియామకాలను భర్తీ చేశామని వివరించారు. కార్మికుల జీవితాల్లో స్థిరత, భద్రత, అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. సింగరేణిలో పనిచేసే కార్మికులకు దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ ఇచ్చామన్నారు. అలాగే తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేలు చొప్పున బోనస్ మంజూరు చేయడం జరిగిందన్నారు.

# రేవంత్ టీం లో కీలక మార్పులు

## ఏరి కోరి, ఆయన ఎంపిక వెనుక



**హైదరాబాద్:**ముఖ్యమంత్రి రేవంత్ పాలనా పరంగా కీలక నిర్ణయాలు తీసుకుం టున్నారు. అధికార యంత్రాంగ ప్రక్షాళన మొదలు పెట్టారు. తన కార్యాలయంలోనూ మార్పు లు చేస్తున్నారు. అనుభవం.. అంకిత భావం ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తున్నారు. కొం దరు అధికారుల తీరు పైన సీఎం రేవంత్ ఆగ్రహం తో ఉన్నట్లు తెలుస్తోంది. తన అంచనాలకు తగినట్లుగా పని చేసే వారికి ప్రాధాన్యత ఇవ్వాలని రేవంత్ నిర్ణయించారు. అందులో భాగంగా తాజాగా తన టీంలో ఏరి కోరి ఎంపిక చేసిన వారికి అవకాశం కల్పిస్తున్నారు.రేవంత్ ప్రక్షాళనముఖ్యమంత్రి రేవంత్ పాలనలో మార్పులకు సిద్ధమయ్యారు. తాజాగా భారీ స్థాయిలో ఐఏఎస్ లను బదిలీ చేసిన ప్రభుత్వం శాఖల వారీగా సమీక్షలు చేస్తోంది. అందులో భాగంగా కీలక శాఖలకు సీని యర్ అధికారులను నియమిం చారు. ముఖ్యమంత్రి కార్యాలయంలోనూ మార్పులు చేస్తున్నారు. తన కార్యాలయంలోనూ ప్రక్షాళన ప్రారంభించారు. ముఖ్యమంత్రిగా రేవంత్ బాధ్యతలు చేపట్టిన తరువాత ఆయన కార్యాలయంలో సీఎం సంయుక్త కార్యదర్శిగా వ్యవహరించిన సంగీత సత్య నారాయణను వైద్యరోగ్య శాఖ డైరెక్టర్ గా, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవోగా బదిలీ చేశారు.ప్రభుత్వం పెట్టుబడుల కోసం ప్రత్యేకంగా కార్యాచరణ అమలు చేస్తున్న వేళ పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న జయేశ్ రంజన్ ను సీఎంవో లోకి తీసుకున్నారు.

# మేడే స్ఫూర్తితో తెలంగాణలో అసమానతలు తొలగిపోయేలా కృషి చేయాలి



**హైదరాబాద్:** భౌగోళిక తెలంగాణ తెచ్చుకున్నప్పటకీ.. సామాజిక తెలంగాణ సాధించలేకపోయామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకు ంట్ల కవిత అన్నారు. మేడే సంద ర్భంగా కార్మికులకు కవిత శుభాకాంక్షలు తెలిపారు. ఇవాళ(గురువారం) తెలంగాణ భవన్‌లో కవిత మీడియాతో మాట్లాడారు. సామాజిక తెలంగాణ దిశగా భవిష్యత్తు అడుగులుండాలని చెప్పారు. మేడే స్ఫూర్తితో తెలంగాణలో అసమానతలు తొలగిపోవటానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు.రంగారెడ్డి జిల్లాలో తలసరి ఆదాయం రూ. 8లక్షలు ఉంటే.. వికారాబాద్‌లో లక్ష 58వేలు మాత్రమేనని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. పది కిలోమీటర్ల దూరంలోనే ఇంత వ్యత్యాసం ఉండటం ప్రమాదకరమని అన్నారు. అసమానతలు తొలగిపోవడానికి మేడే స్ఫూర్తి కావాలని చెప్పారు. రైతుబంధు కింద ఎకరం ఉంటే రూ.10 వేలు.. పది ఎకరాలుంటే లక్ష రూపాయలు ఇచ్చామని.. కానీ భూమి లేని కార్మికులకు ఏమీ చేయలేకపోయామని తెలిపారు. భవిష్యత్తులో భూమి ఉన్నా.. లేకున్నా ఎలా ఆదుకోవాలనే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని సూచించారు. మే 20వ తేదీన దేశవ్యాప్తంగా తలపెట్టిన కార్మికుల సమ్మెకు జాగృతి మద్దతు ఇస్తోందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

# గుస్‌కే మారో.. మోడీ ముందు

## ఒవైసీ సంచలన డిమాండ్



**జమ్మూకాశ్మీర్ :**జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడిన పాకిస్థాన్‌పై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీ ప్రభు త్వం ఉగ్రవాదంపై తరచుగా చెప్పే మాట 'ఇంట్లోకి దూరి చంపే స్తాం(గుస్కే మారెంగే)' అనే దానికి బదులుగా.. అక్కడికి వెళ్లి( పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్)కి ప్రవేశించి అక్కడే తిష్టవేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి అసదుద్దీన్ ఒవైసీ సూచించారు.పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ ఉగ్రవాద స్థావరాలను భారత్ భయానికి ఖాళీ చేస్తున్నట్లు వస్తున్న వార్తలపై ఒవైసీ స్పందించారు. వారు ఖాళీ చేసి వుంటే.. మనం వెళ్లి అక్కడే ఉండాలి. ఈసారి కేంద్రం ఏదైనా చర్య తీసుకుంటే.. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌స్వాధీనం చేసుకోవాలన్నారు ఒవైసీ. పీవోకేను భారతదేశానికి చెందిందనే పార్లమెంటులో తీర్మానం కూడా ఉందని గుర్తు చేశారు. ఉగ్రదాడులు అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంటున్నాయన్నారు. లుంబినీ పార్క్, దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్లు జరిగాయి. నాకు ఒక శర్మజీ తెలుసు. ఆయన ఒక తెలుగు పండితుడు. ఆయన తన కూతురిని ఉగ్రవాద దాడిలో కోల్పోయారు. కొన్నిసార్లు ఆయన నన్ను వచ్చి కలుస్తారు. అతను తన కుమార్తెను మిస్ అవుతున్నానని చెబుతారు అని అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు.ముంబైలో 26/11 సంఘటనలో ఛత్రపతి శివాజీ టెర్మినల్‌లో నిజామాబాద్‌కు చెందిన ఒక వధువు హత్యకు గురైందన్నారు. ఆమె చేతుల గోరింటాకు కూడా అలాగే ఉందని చెప్పారు. పుల్వామా, ఉరి, పఠాన్ కోట్ ీయాసి ఇలా ఉగ్రవాద దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఈసారి ప్రభుత్వం వీటిని ముగించేందుకు పీవోకేను స్వాధీనం చేసుకోవాలని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ గత 60 ఏళ్లలో చేయలేనిది మేం చేస్తున్నాం



**హైదరాబాద్:**జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపర్వా. ప్రజాభిప్రాయం మేరకు, సామాజిక సమరసతను దృష్టిలో ఉంచుకుని జనగణనలో భాగంగా కులగణన చేయాలని నిర్ణయించడం గొప్ప నిర్ణయమన్నారు.ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ .. బీసీలకు న్యాయం చేయడానికి బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల కాలం పాటు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ సర్కారు పక్కకు పెట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు.2011 జనగణనలో కులగణనను చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చని చెప్పారు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలను రూపొందించేందుకు ఉపయో గపడుతుందని కిషన్ రెడ్డి తెలిపారు.కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో కులగణన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదన్నారు. సామాజిక న్యాయానికి బీజేపీ కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకు న్నామన్నారు.కాంగ్రెస్‌లా ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కుల గణన పేరుతో స్వార్థపూరిత రాజకీయాలకు తెరలేపా యన్నారు. కానీ, ప్రజాప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి చెప్పారు.

జనాభా లెక్కలతోపాటు కులగణనకేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో తదుపరి జనాభా లెక్కలను నిర్వహించాలని నిర్ణయించింది. అంతేగాక, జనాభా లెక్కలతోపాటు కులగణన కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కల్లోనే దీన్ని చేర్చుతామని కేంద్రం పేర్కొంది.ఈ మేరకు బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కులగణన విషయంలో కాంగ్రెస్ వైఖరిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

## స్పోర్ట్స్ కోటాలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్



**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యో గులకు కూటమి ప్రభుత్వం మరో తీపి కబురు ప్రకటిం చింది. క్రీడా కోటాలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. తగిన విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు ఎలాంటి రాతపరీక్ష లేకుం డానే ఉద్యోగాలు ఇవ్వను న్నారు. మొత్తం 421 పోస్టులను భర్తీ చేయనున్నట్టు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తులు మే 2 నుంచి ప్రారంభం కానుండగా.. మే 31తో గడువు ముగుస్తుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు మీకోసం ప్రత్యేకంగా..రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ 2025 నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమవగా.. ఈ నెల 15 వరకు దరఖాస్తులు కొనసాగనున్నాయి. ఆసక్తి, అర్హత కలిగిన వారు ఈ పోస్టులకు కూడా అప్లై చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

# కార్మిక లోకానికి కేసీఆర్ మేడే శుభాకాంక్షలు



**హైదరాబాద్:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే పురస్కరించుకుని బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖరరావు శ్రామిక, కర్షక, కార్మికలోకానికి మేడే శుభాకాం క్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన గురు వారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఉత్పత్తిలో భాగమై జాతి సంపదను సృష్టిస్తున్న సబ్బండ కులాల శ్రామికుల, పరిశ్రమలు తదితర రంగాల్లో పనిచేసే కార్మికుల రెక్కల కష్టానికి వెలకట్టలేమని, వారి త్యాగం అసామాన్యమైనదని కేసీఆర్ తెలిపారు.చారిత్రాత్మక మేడే ఆవిర్భావ నేపథ్యాన్ని ఈ సందర్భంగా స్మరించుకుని వారి త్యాగాలకు కేసీఆర ఘన నివాళులర్పించారు. మేడే స్ఫూర్తితో, రాష్ట్రంలోని శ్రామికుల హక్కులను కాపాడుతూ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలు వారి జీవన భద్రతకు భరోసాను పెంచాయన్నారు. పారిశ్రామిక అభివృద్ధిలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెట్టామన్నారు. రాష్ట్రంలో నూతన పారిశ్రామిక విధానాలను అమలు చేసి ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించామని తెలిపారు. లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించామని కేసీఆర్ అన్నారు.ఉత్పత్తి సేవా రంగాల్లో పాల్గొనే మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలను హక్కులను కల్పించి అండగా నిలిచామని కేసీఆర్ అన్నారు. సింగరేణి, ఆటోడ్రైవర్లు, పలు పరిశ్రమలు సహా అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న శ్రామికులకు అన్ని రకాలుగా భరోసా కల్పించాయని చెప్పారు.

# విస్తృత స్థాయిలో ప్రజల్లోకి

## భూభారతి మంత్రి పొంగులేటి




**హైదరాబాద్ :-** తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా గత నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఏమాత్రం ఆటంకం కలగకుండా ఉండేలా పైలట్‌గా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, నారాయణ్‌పేట్ జిల్లా మద్దూర్, ములుగు జిల్లా వెంకటాపూర్ నాలుగు మండలాల్లో పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతిరోజు ఒక మండలంలో రెండు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. ఈ రెండు సదస్సుల్లో కలెక్టర్లు స్వయంగా పాల్గొనాలని ఆదేశించింది. ఇందుకోసం మండల స్థాయిలో తహశీల్దార్ డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో రెండు బృందాలను ఏర్పాటు చేసింది.ఈ భూభారతి చట్టం రైతులకు అర్థమయ్యే విధంగా చట్టాన్ని అమలు చేసే అధికారులకు ప్రత్యేకంగా శిక్షణా తరగతులు నిర్వహించింది. భూభారతి చట్టంలో కీలక పాత్ర వహించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక సవాల్‌గా తీసుకొని విస్తృత స్థాయిలో జిల్లాల్లో పర్యటించి రోజుకు రెండు, మూడు అవగాహనా సదస్సులలో స్వయంగా పాల్గొన్నారు. ఏప్రిల్ 17వ తేదీనుంచి 30వ తేదీవరకు దాదాపు 20 జిల్లాల్లో సుమారు 45 సదస్సులలో పాల్గొన్నారు.నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో ఏప్రిల్ 17 వ తేదీ నుంచి 30వ తేదీవరకు రెవెన్యూ సదస్సులను పూర్తిచేశారు. ఈ సదస్సుల్లో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూనే మరోవైపు ఆయా మండలాల్లో భూసమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు అందజేశారు. ఒక ప్రత్యేక ఫార్మాట్ లో తయారు చేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సుకు ముందు రోజే ప్రజలకు అందించారు.లింగంపేటలో 3,702, వెంకటాపూర్‌లో 3,969, మద్దూర్‌లో 1,341, నేలకొండపల్లిలో 2,618 మొత్తం 11, 630 దరఖాస్తులను స్వీకరించారు

# ఘనంగా మేడే వేడుకలు



**మనప్రజాప్రతి నిధి//దేవరకొండ నియోజకవర్గం:**ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ఈ రోజు ,కృష్ణా త్రాగు నీటి సరఫరా పథకం,కొదందాపురం లో అధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా %దీ=నా% పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ గారు హాజరై జెండా ఎగురవేశారు,అనంతరం కార్మికులను ద్దేశించి మాట్లాడుతూ వాటర్ బోర్డ్ లోని కార్మికులను వెట్టి చాకిరి నుండి విముక్తులను చేసి 12గంటల పని విధానాన్ని తగ్గించి 8గంటలు చేసిన ఘనత ఈ సంఘానికి దక్కింది అన్నారు,ఇవే కాకుండా కార్మికుల న్యాయమైన కోర్కెలను తీర్చి థర్డ్ పార్టీ కింద వున్నటువంటి కార్మికులను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గా చేసి లో భాగస్వాములుగా చేసిన ఘనత కే దక్కుతుంది అని అన్నారు,భవిష్యత్ లో కార్మిలను పర్మినెంట్ చేసే విధంగా పోరాడుదాం అని కార్మికులకు భరోసా నిచ్చారు, ఈ కార్యక్రమం లో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేర్లపల్లి కృష్ణయ్య , బీ ఆర్ ఎస్ ఉమ్మడి పీఏ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు ఎల్గురి వల్లపు రెడ్డి గారు,సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు మునగాల అంజి రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ నరసింహ ,ఎర్ర యాదగిరి,బొడ్డుపల్లి మహేందర్,సుధాకర్ గౌడ్, కోమల్ల రమేష్, నరేందర్,వెంకటయ్య,జయమ్మ,లక్ష్మయ్య, వీరెష్,తది తరులు పాల్గొన్నారు.

# కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



**మనప్రజాప్రతినిధి//హుజూర్నగర్:**పట్టణంలోని లింగగిరి రోడ్ లో శ్రీ శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం దగ్గర కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మే డేఉత్సవాలను ఈరోజు ఘనంగా నిర్వహిoచడం జరిగింది కార్పెంటర్స్ యూనియన్ ఏర్పాటు అయిన తర్వాత మొదటిసారిగా హుజూర్నగర్ పట్టణంలో మేడే ఉత్సవాలను కార్పెంటర్ సోదరులు ఘనంగా నిర్వహించి అనంతరం విశ్వబ్రాహ్మణ జెండా చేతభూని హుజూర్నగర్ కొత్త బస్టాండ్ వరకు ర్యాలీనిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు చేపూరి నరసింహ చారి రాగి శ్రీనివాసచారి అధ్యక్షులు బ్రహ్మచారి కార్యదర్శి దేసోజుఉపేంద్ర చారి కోశాధికారి రాగి రాజశేఖర్ బంగారు బ్రహ్మచారి నాగాచారి ఆర్ శ్రీనివాస చారి కేశవరపు బ్రహ్మచారి నెమోజు నరేష్ చారి శివ చారి సంపత్ చారిమంగాచారి వెంకటాచారి నాగేంద్ర చారి దుర్గా చారి శంకరాచారి సోమాచారి తదితరులు పాల్గొన్నారు

# కులగణన చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి మద్దతు





**మనప్రజాప్రతినిధి//సూర్యాపేట జిల్లా :**మునగాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ గారి అధ్యక్షతన 'సంఘటన – సంరచన'లో భాగంగా నిర్వహించినటువంటి మండల సమావేశానికి ముఖ్యఅతిది :గా బిజెపి జిల్లా కార్యదర్శి మరియు మండల ప్రభారి అయిన కొండ హరీష్ గౌడ్ గారు హాజరవడం జరిగింది. ఈ సమావేశంలో మండల పార్టీ యొక్క సంస్థాగత విషయాలు మరియు రాబోయేటువంటి స్థానిక సంస్థల ఎన్నిక ల గురించి చర్చించడం జరిగింది.అదేవిధంగా దేశవ్యాప్తంగా జనాభా లెక్కల తో పాటు కుల గణన చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి మద్దతుగా మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**మాదక ద్రవ్యాల నియంత్రణకు అధికారులు క్షేత్ర స్థాయిలో సమన్వయం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.గురువారం కలెక్టరేట్ లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్ తో కలిసి జిల్లాస్థాయి నార్కో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల ప్రాంగణం లో విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల పట ్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని రవాణా శాఖలైన రైల్వే , బస్టాండ్స్ ప్రాంతాల్లో తరచూ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని అన్నారు. ప్రమాదాల నివారణకు రోడ్ల పైన చిన్న చిన్న గుంతలను పూడ్చి హెచ్చరిక బోర్డ్స్ ఏర్పాటు చేయాలని , హై వేలలో స్పీడ్ కంట్రోల్ సీసీ కెమరాల ను ఏర్పాటు చేయాలని, హైవే లలో రోడ్లకు ఇరు వైపుల బ్లాక్ స్పాట్స్ ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం మత్తు పదార్థాలు రవాణాలో పెట్రోలింగ్ చేయాలని స్కూల్స్ కాలేజీల లోని విద్యార్థిని విద్యార్థుల ప్రవర్తనను అనునిత్యం తల్లి దండ్రులు టీచర్స్ ప్రధానోపాధ్యాయులు గమనించాలని , జూనియర్, డిగ్రీ కాలేజీ లలో మత్తుకు బానిస అయితే కలిగే పరిణామాలను విద్యార్థులకు అవగాహన కల్పించాలని డీసీపీ ఈస్ట్ జోన్ అధి కారి అంకిత్ కుమార్ సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.ఈ సమావేశంలో డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబ శివరావు, ఆర్డిఓ ఉమారాణి, ఏసీపీ లు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**సివిల్ తగాదాల్లో తల దూర్చవద్దు**
**రౌడీయిజం..గుండాయిజం మానుకోవాలి**



**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా :**కొన్ని సంవత్సరాల నుండి దొంగతనము ఇతర కేసులలో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చిన వారిపై, హిస్టరీ షీట్స్ ఉన్న వారిని సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారి జీవన విధానం గురించి ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశిస్తూ ఇన్స్పెక్టర్ మాట్లాడారు. సత్ప్రవర్తనతో మెలగాలని, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని, గత కొన్ని సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడిన వారి హిస్టరీ షీట్స్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు వారి నేర ప్రవృత్తి.. ప్రవర్తనను బట్టి హిస్టరీ షీట్స్ తొలగించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, మంచి ప్రవర్తనతో జీవించాలని, కేడీ, డిసి, రౌడీ, సస్పెక్ట్ లు సత్ప్రవర్తనతో ఉన్నవారికి పోలీసుల సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని తిరిగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.నిరంతరం నిఘా కొనసాగు తుందనిసస్పెక్ట్ ల పై హిస్టరీ షీట్స్ మెయిన్టైన్ చేస్తున్నామన్నారు. ఎటువంటి గొడవలు సృష్టించడం గాని,వేరే వ్యక్తులను రెచ్చగొట్టడం వంటివి చేయకూడదని శాంతి భద్రతలకు, ప్రజల స్వేచ్ఛ కు భంగం కలిగేలాగా ప్రవర్తించ కూడదని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని, గొడవలు, అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోబడునని, నేరస్తుల కదలికలపై పూర్తి నిఘా పెంచడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు మరియు శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకొవడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని, ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రయ్య, సిబ్బంది నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట యోధురాలు పశ్య కన్నమ్మకు ఘన నివాళి

**-అంత్యక్రియల్లో పాల్గొన్న జాతీయ రాష్ట్ర నాయకులు**





**మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:**ప్రముఖ సాయిధ సమరయోధు రాలు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి కామ్రేడ్ పశ్యకన్నమ్మ అంత్యక్రియలో గురువారం హుజూర్ నగర్ లో జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొని ఘన నివాళి అర్పించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జాతీయ మహిళా సమాఖ్య జాతీయ కార్యదర్శి డాక్టర్ రజిని గారు చంద్రా రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ ఉపాధ్యక్షురాలు చంద్ర సంధ్య సెల్ఫ్ రాష్ట్ర సలహాదారు పరుచూరి జమున రాష్ట్ర సలహాదారు, ఏపీ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి దుర్గ భవాని,రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పుస్తెల సృజన తెలంగాణ సాయుధ పోరాట అమరుడు పశ్య కన్నమ్మ సోదరుడి దొంతి రెడ్డి శంబి రెడ్డి సతీమణి తిరుపతమ్మ,అఖిల భారత కిసాన్ సభజాతీయ కౌన్సిల్ సభ్యురాలు దేవ భక్తుని సంధ్య పాల్గొని నివాళులర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా పేద వర్గానికి న్యాయం చేసేందుకే కన్నమ్మ గారు కృషి చేశారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎర్రజెండా ప్రాధాన్యత ఉన్నదంటే కామ్రేడ్ పశ్య కన్నమ్మ గారి లాంటి నాయకత్వం వల్లనే అని పేర్కొన్నారు. ఆమె సేవలు విలువైనవని భవిష్యత్ తరాలకు మార్గదర్శకం చూపిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవంంమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# 10 లో ప్రభంజనం సృష్టించిన న్యూ లయోలా విద్యార్థులు



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హన్మకొండ కుమార్పల్లి లోని న్యూ లయోలా హై స్కూల్లో 10 వ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణతలో ప్రభంజనం సృష్టించారు, 100 శాతం ఉత్తీర్ణత సాధించారు, గ్రేడ్ ఎ. సాధించిన జే. భరత్ , జీ. భరత్, ఇమ్రాన్ ఫరూకి, ధనరాజ్, సుబ్రమణ్యం సూర్యతేజ, రియా నౌషిన్, ఆయేషా సిద్ధికి, సానియా, అజయ్ కార్తీక్ మరియు మిగిలిన విద్యార్థులు గ్రేడ్ ఎ 2, బి లు సాధించారు. విద్యార్థిని విద్యార్థులను మరియు తల్లి తండ్రులను కరెస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్, డైరెక్టర్ కార్తీక్, సుప్రజ, వైష్ణవి ప్రిన్సిపల్ కర్రె చంద్రశేఖర్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు. అభినందించారు.ఈ పోటీ ప్రపంచం లో విద్యార్థులను మార్కులు ముఖ్యం కావని, వారికి ఉండ్జ్ఞానం ముఖ్యమని, ఎవరు కూడా వారికి వచ్చిన మార్కుల ఆధారంగా మి జ్ఞానాన్ని నిర్ణయించు కోవద్దన్నారు. ప్రతి విద్యార్థి తన లక్ష్య సాధన కోసం కష్ట పడాలని కోరారు.ఉత్తీర్ణత సాధించిన ప్రతి విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.

# కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనందంగా గడపండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**పోలీస్ అధికారులు పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనం దంగా గడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పదవీ విర మణ పొందిన పోలీస్ అధికారు లకు సూచించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సుధీర్ఘ కాలంగా పనిచేసి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులను కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.పదవీ విరమణ పొందినవారిలో ఎస్.ఐలు యుగేందర్,రాజశేఖర్ రెడ్డి,కృష్ణారావు,ఎలీషా,ఏ.ఎస్.ఐ కుమార స్వామి, హెడ్ కానిస్టేబుల్ రాంరెడ్డి వున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ విభాగంలో సుధీర్ఘంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని పదవి విరమణ చేసిన పూర్తి సహాయ సహాయకాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ఏసీపీలు సురేంద్ర, నాగయ్య, అంతయ్య, ఆర్.ఐ లు స్పర్జన్ రాజ్, సతీష్, శ్రీధర్, ఏ.ఓ రామకృష్ణ స్వామి, ఆర్.ఎస్.ఐ శ్రావణ్ కుమార్ తో పాటు పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గండి వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి





**పులివెందుల మన ప్రజాప్రతినిధి:**శ్రీ గండి వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి గారు.అంతకుముందు చక్రాయపేట మండలం కుప్పం గ్రామం లో నూతన అంకాలమ్మ తల్లి దేవాలయం గుడి ప్రారంభోత్సవ కార్యక్రమం అలాగే చక్రాయపేట మండలం లోని నాగులగుట్టపల్లి గ్రామంలో కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు .ఈ కార్యక్రమం లో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చరిత గలిగిన వ్యక్తులకు కౌన్సెలింగ్ సిఐ



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**గత కొన్ని ఏళ్లుగా నేర చరిత కలిగిన వ్యక్తులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారి ప్రవర్తనలో మార్పులు తీసుకురావలసిందిగా సిపి అనురాధ ఆదేశాలు జారీ చేయగా గురువారం రోజుసిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కేడి, డిసి, రౌడీ సస్పెక్ట్ లకు కౌన్సిలింగ్ నిర్వహించారు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ . ఈ సందర్భంగా వారితో సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాదం కలిగించిన,సివిల్ తగాదాల్లో తల దూర్చి రౌడీయిజం గుండాయిజం చేస్తే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవలసి ఉంటుం దన్నారు. సంఘంలో ప్రతి వ్యక్తికి సరైన మార్గంలో జీవించే హక్కు ఉన్నందున ఎదుటివారికి ఎలాంటి హాని తలపెట్టకుండా సత్ప్రవర్తనతో మెలుగుతూ, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని హితవు పలికాడు. గతంలో తెలిసో, తెలియకో కొన్ని పొరపాట్లు చేసి ఉన్నందున ప్రస్తుతం మీ ప్రవర్తనలో మంచి మార్పులు వచ్చి ఉంటేగనక మీయొక్క హిస్టరీ షీట్స్ ను కమిషనర్ ఆదేశాల మేరకు తొలగించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, సంఘంలో మంచి ప్రవర్తనతో జీవించాలని తెలిపారు. అలాకాకుండా చట్టాన్ని చేతిలోకి తీసుకొని అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే గనక కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.నేర చరిత ఉన్న వాళ్ళ పైన నిరంతరం నిఘా కొనసాగుతుందని సస్పెక్ట్ ల పై హిస్టరీ షీట్స్ మెయిన్టైన్ చేస్తున్నామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని, గొడవలు, అల్లర్లు, అవాంచనీయ సంఘటన లకు పాల్పడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని సూచించారు. ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ చంద్రయ్య, సిబ్బంది నరేష్, శ్రీనివాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే" వేడుకలు






**కడప మన ప్రజాప్రతినిధిన్యూస్:** కలమల్ల కృష్ణానగర్ లో APNCP సొసైటీ ప్రాంతీయ కార్యాలయం, వద్ద "నవయుగ చైతన్య పార్టీ" ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీ ఎన్సీపీ సొసైటీ, అధ్యక్షురాలు పి. జయలక్ష్మి గారు మరియు NCP వ్యవస్థాపక అధ్యక్షులు, పెద్దనపాడు శివరాం గారు. జనసేన నాయకులు పి. ఆదినారాయణ గారు పాల్గొని. ఈ కార్యక్రమంలో భాగంగా వారు , ముందుగా మే డే శు భాకాంక్షలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమంలో భాగంగా p. శివరాం గారు మాట్లాడుతూ మన భారతదేశ ఆర్థిక వ్యవస్థను , పెంచే ప్రతి వ్యక్తి కార్మికు డే, అన్ని తెలియజేస్తూ, చికాగోలో ఎందరో ప్రాణ త్యాగ ఫలితమే ఈ మేడే , దేశ భవిష్యత్తుకు మూల స్తంభాలు ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థలు, మానవాళి వ్యవస్థకు, ఆర్థిక అభివృద్ధిని పెంచే జీవనాడులు, అలాంటి వ్యవస్థలో మన కడప ఉక్కు పరిశ్రమ ఒకటి. గతంలో గౌరవ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు, సీఎంగా ఉన్నప్పుడు గాలి జనార్దన్ రెడ్డి గారు, కలిసి శంకుస్థాపన చేశారు. కానీ అది నేటికీ శంకు స్థాపనకు మటుకే పరిమితమై కడప జిల్లాలోని యువతి యువకుల, పోట్టగొడుతూ ఓట్ల సమయంలో వారి ఓట్లను దోచుకుంటుం నాయి. నేటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చాయి , దానిని వెంటనే పనులు శరవేగంగా చేపట్టాలని, కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి అని, "నవయుగ చైతన్య పార్టీ" తరపున , యువతి యువకులకు త్వరగా ఉపాధి అవకాశాలు కల్పించాలి అని, దీనికి మనందరం కలిసికట్టుగా పనిచేయాలని , మే డే, సందర్భంగా, కడప స్టీల్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, నిరుద్యోగుల ఆశల్లో చిగురు నింపాలని కోరుతున్నాము , ఈ కార్యక్రమంలో నవయుగ చైతన్య పార్టీ నాయకులు పి. సుబ్రహ్మణ్యం ఎం. సుధాకర్ ఎస్. వీరన్న ప్రతాపు . apncp సొసైటీ , సభ్యులు p. వెంకటరమణ శ్రావణి ,పార్వతి, లక్ష్మీదేవి, లక్ష్మి p. వెంకటలక్ష్మి మహిళలు, యువకులు పాల్గొన్నారు

# శ్రమ జీవులు పండగే మేడే

### సమర శీల పోరాటల జెండాను ఎగురవేసిన సిపిఐ (ఎమ్) కార్మికులు...

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**మేడే ఇదొక్క మహోత్తర పోరాటం సాగించిన రోజు, ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికులు రక్తం చిందించిన రోజు. అలాగే ఓ అరుణాతార జన్మించిన రోజు కూడా అని సిఐటియు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య గుర్తు చేశారు. గురువారం సిద్ధిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ఉమ్మడి కొండపాక మండల పరిధిలోని కుకునూర్ పల్లి, వెలికట్ట, అంకిరెడ్డిపల్లి, దర్గా, దుద్దెడ,మర్పడగా, సిరసనగండ్ల, గిరాయిపల్లి, విశ్వనాథ్ పల్లి రవీంద్ర నగర్, తిమ్మారెడ్డిపల్లి,జప్తి నాచారం, మంగోల్, మేదినిపూర్,లకుడారం,మాత్పల్లి,వివిధ గ్రామాలలో సుత్తె కొడవలిఎరుపు జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిద్ధిపేట జిల్లా సిఐటియు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ, ఉత్పత్తిలో భాగస్వామ్యం శ్రమజీవులు పండగే మేడే అని అన్నారు. మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు మేడే దినోత్సవం జరుపుకోవడంతో పాటు ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కూడా




మేడే పథక ఆవిష్కరణల కార్యక్రమాలల్లో ఆయా శ్రేణులు శ్రమజీవులతో పాలు పంచుకోవడం మేడే విశిష్టత అని అన్నారు. 1864లో అనేక దేశాల కార్మిక సంఘాలన్ని కలిసి జాతీయ సభను తొలిసారిగా జరుపుకున్నారు,అదే ఫస్ట్ ఇంటర్నేషనల్ వర్కింగ్ మెన్స్ అసోసియేషన్ దీనికి స్వయంగా కారల్ మార్క్స్ న్యాయకత్వం వహించారని గుర్తు చేశారు. ఈ సభ లండన్ లో మొదటి సారి జరిగినప్పుడు 8 గంటల పని దినం కోసం పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఇది జరిగిన తర్వాత 1886లో అమెరికాలో చికాగోలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం 8 గంటల పని దినం కోసం వీధుల్లోకి వచ్చారని, ఆ రోజు నుంచి ప్రపంచవ్యాప్తంగా మేడే దినోత్సవంను మే 1న జరుపుకుంటున్నామని అన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని కార్మికుల హక్కుల కోసం ముందుకు సాగాలని కోరారు. అసంఘటితరంగా కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి హమాలీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఆయా గ్రామాలల్లో జండా ఆవిష్కరణ కార్యక్రమాలను హమాలీలు, గ్రామ పంచాయితీ కార్మికులు, భవన నిర్మాణ, ఆటో రంగం, ట్రాన్స్ స్పోర్ట్, వ్యవసాయ కార్మికులు రైతు సంఘాల నాయకులు, విద్యుత్ కార్మికులు, తదితర రంగాల వారు పాల్గొని జెండా ఆవిష్కరణ విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కొండపాక కుకునూరుపల్లి మండలలా కన్వీనర్లు భోగి సాయి కుమార్,జాలిగామ ప్రభాకర్, ఆరుట్ల నర్సింలు, నర్ర ప్రతాపరెడ్డి, మిద్దె కిష్టయ్య, ఎర్రబోయిన కనకయ్య, జంగిటి కనకయ్య, దొమ్మాట రోడ్డ బెల్లమయ్య, నాగరాజు, రవికుమార్, బిక్షపతి, లచ్చవ్వ, వెంకటమ్మ, మణెమ్మ, నరసవ్వ, లింగం, ఐలయ్య, ఆంజనేయులు, పోశయ్య,యాదగిరి, నాగవ్వ, లక్ష్మి, మల్లేశం,రాజు, నారాయణ, సుధాకర్, చంద్రయ్య, స్వామి, వివిధ గ్రామాల ప్రజలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

# భారత్ నుంచి 'ఆపరేషన్ నెప్ట్యూన్ స్పియర్' కు ఛాన్స్ ఉందా

**పాకిస్థాన్ :**ప్రపంచంలోనే కరుడుగట్టిన ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్.. నాడు పాకిస్థాన్ లో నక్కిన సంగతి తెలిసిందే. దీంతో.. అతడిని మట్టుబెట్టడానికి నాటి అమెరికా అధ్యక్షుడు బరక్ ఒబామా పర్యవేక్షణలో సీల్స్ బృందం 'ఆపరేషన్ నెప్ట్యూన్ స్పియర్' ను చేపట్టి లాడెన్ మట్టుపెట్టింది. అయితే... భారత్ కూడా ఈ తరహా ఆపరేషన్ చేసే ఛాన్స్ ఎంతనే చర్చ తాజాగా తెరపైకి వచ్చింది.అవును... ప్రపంచంలోనే కరుడుగట్టిన ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్ అమెరికాకు 9/11 దాడితో కలిగించిన నష్టం అంతా ఇంతా కాదనే సంగతి తెలిసిందే. ఈ ఉగ్రదాడిని అగ్రరాజ్యం సీరియస్ గా తీసుకుంది. పక్కాగా ప్లాన్ చేసి 'ఆపరేషన్ నెప్ట్యూన్ స్పియర్' ను చేపట్టి లాడెన్ ను తన ఇంట్లోనే గదిలో ఉండగా కాల్చి చంపింది. అనంతరం అతని మృతదేహాన్ని కనిపించకుండా చేసింది!ఈ సమయంలో అదే పాకిస్థాన్ లో ఐక్యరాజ్య సమితి, అగ్రరాజ్యం అమెరికాలు అంతర్జాతీయ ఉగ్రవాదిగా గుర్తించిన, భారత్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్, లష్కరే తోయిబా చీఫ్, ముంబైలో 26/11 దాడుల ప్రధాన సూత్రధారిగా చెబుతున్న హాఫీజ్ సయీద్ విషయంలో భారత్ కూడా ఆ తరహా ఆపరేషన్ చేసే ఛాన్స్ ఎంత ఉంది అనే చర్చ తెరపైకి వచ్చింది.వాస్తవానికి హాఫీజ్ సయీద్ జైల్లో ఉన్నాడని పాకిస్థాన్ ప్రపంచం ముందు బుకాయిస్తోన్న సంగతి తెలిసిందే. ఏకంగా 31 ఏళ్ల శిక్ష పడటంతో అతడు జైలులో మగ్గుతున్నాడని చెప్పుకొస్తుంది. అయితే... వాస్తవం ఏమిటనే విషయం తాజాగా బయట ప్రపంచానికి తెలిసింది. ఉపగ్రహ



చిత్రాల ద్వారా హాఫీజ్ పాకిస్థాన్ లో ఎక్కడ, ఎంత సేఫ్ గా ఉన్నది వెలుగులోకి వచ్చింది.ఇందులో భాగంగా... లష్కరే తోయిబా ఉగ్రవాది లాహెూర్ లోని జోరమ్ తౌమ్ అనే అత్యంత రద్దీ ప్రాంతంలో జనాలతో కలిసి అతడు జీవిస్తున్నాడని.. అతడి నివాసానికి పాకిస్థాన్ ప్రభుత్వం భద్రత కల్పిస్తుందని.. ఆ ఇంటి పక్కనే మసీదు, మదర్సా ఉండగా.. పక్కనే ఓ ప్రైవేటు పార్కు, భవనం కింద ఓ బంకర్ కూడా ఉందని చెబుతున్నారు.
పైగా పహల్గాంలో పర్యాటకులపై జరిపిన ఉగ్రవాద దాడి వెనుక ప్రధానంగా హాఫీజ్ సయీద్ హస్తం ఉందని భారత నిఘా వర్గాలు, దర్యాప్తు సంస్థలు భావిస్తున్న నేపథ్యంలో... తాజాగా అతడికి పాక్ ప్రభుత్వం భద్రతను మరింత కట్టుదిట్టం చేసిందని.. అతని ఇంటికి సుమారు 4కి.మీ. మేర అధునాతన సీసీ కెమెరాలు అమర్చిందని కథనాలొస్తున్నాయి.మరోపక్క ఇతడు నివశిస్తున్న ఈ ప్రాంతంలో ఆర్మీకి చెందినవి మినహా మరే ఇతర డ్రోన్లు తిరగకుండా నిషేధం విధించారని.. ఇదే సమయంలో హాఫీజ్ ఇంటి సమీపంలో సమాన్య పౌరులెవరికీ అనుమతి లేదని తెలుస్తోంది! ఈ నేపథ్యంలో... పక్కాగా లొకేషన్ తెలిసిన నేపథ్యంలో.. భారత్ సీక్రెట్ ఆపరేషన్ చేపట్టే అవకాశాలపై చర్చ మొదలైంది.వాస్తవానికి గతంలో ఒసామా బిన్ లాడెన్ పాకిస్థాన్ లోనే ఉన్నప్పటికీ.. అబోట్టాబాద్ లోని ఓ రహస్య ప్రాంతంలో తలదాచుకున్నాడు. అయితే.. అది జనావాసాలకు దూరంగా ఉంది. దీంతో.. అమెరికా పని సులువైంది. అయితే... హాఫీజ్ సయీద్ మాత్రం జనవాసాల మధ్య ఉండటంతో అతడి కోసం ఆపరేషన్ చేపడితే అది కాస్త క్లిష్టంగానే ఉండే అవకాశం ఉందని అంటున్నారు.
అయితే.. పాకిస్థాన్ ఉగ్రవాదులు భారత్ లోని సామాన్య పౌరులు, పర్యాటకులను టార్గెట్ చేసి చంపిన అనంతరం... జనావాసాల మధ్య హాఫీజ్ ఉన్నా అది పెద్ద సమస్య కాకపోవచ్చనే కామెంట్లూ వినిపిస్తున్నాయి. మరి కేంద్ర ప్రభుత్వం మదిలో ఏముంది..? సైనిక దళాలకు మోడీ పూర్తి స్వేచ్ఛను ఇచ్చిన వేళ వారి మనసుల్లో ఏముంది..? అనేది వేచి చూడాలి.అయితే... భారత్ కు మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అయిన హాఫీజ్ సయీద్ ను కొట్టాలనుకుంటే.. ఇకపై ఆ దేశం భారత్ వైపు కన్నెత్తి చూడకూడదంటే.. ఆర్థికంగానూ, దౌత్యపరంగానూ చాలా బలహీనంగా ఉన్న ఈ దశలోనే నిర్ణయం తీసుకుంటే పని సులువవుతుందనే చర్చా.. మాజీ మిలటరీ అధికారుల నుంచి వినిపిస్తుండటం గమనార్హం!

# డోజ్ వల్ల ఎలాన్ మస్క్ కు టెస్లా నుంచి బిగ్ షాక్ రెడీ




**అమెరికా:**డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో సంస్కరణల కోసమని ఏర్పాటు చేసిన "డోజ్" కు సారథిగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ పనిచేస్తున్న సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం కోసం చేసిన కృషికి ఫలితంగా మస్క్ కు ఈ పదవి దక్కిందని అంటారు. అయితే... దీని వల్ల ఎలాన్ మస్క్ కు టెస్లా నుంచి సమస్యలు సిద్ధంగా ఉన్నాయనే కథనాలు దర్శనమిస్తున్నాయి.అవును... డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో కీలకంగా మారిన ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ను టెస్లా సీఈఓ బాధ్యతల నుంచి తప్పించాలని కంపెనీ బోర్డు భావిస్తోందని.. కొత్త వ్యక్తి నియామకం కోసం ఇప్పటికే ప్రయత్నాలు ముమ్మరం చేసిందని.. సంబంధిత వ్యక్తులు ఈ విషయన్ని వెల్లడించినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు పేర్కొన్నాయి!ట్రంప్ పాలనలో ఎదురవుతున్న విమర్శలకు మస్క్ కూడా ఓ కారణం అనే చర్చ ఇటీవల బలంగా నడుస్తున్న సంగతి తెలిసిందే! ప్రధానంగా... పెద్ద ఎత్తున ఫెడరల్ ఉద్యోగులను తొలగిస్తూ ట్రంప్ తీసుకున్న కఠిన నిర్ణయాల్లో మస్క్ కీలక పాత్ర పోషించారని విమర్శలు బలంగా వినిపించాయి. ఇవి మస్క్ వ్యాపారాలపై ప్రభావం చూపిస్తున్నాయని అంటున్నారు.ఇదే సమయంలో.. రాజకీయాల్లో బిజీగా ఉంటూ ఎలాన్ మస్క్ తన వ్యాపారాలను పట్టించుకోవడం లేదనే చర్చ పెట్టుబడిదారుల్లో మొదలైందని చెబుతున్నారు. ఈ మేరకు పలువురు పెట్టుబడిదారులు ఈ మేరకు ఆందోళనలను వ్యక్తం చేశారట. పైగా.. తాజాగా టెస్లా విక్రయాలు గణనీయంగా తగ్గాయి. ఈ నేపథ్యలోనే టెస్లా బోర్డు కీలక ఆలోచన చేస్తున్నారని అంటున్నారు.
ఈ నేపథ్యంలోనే టెస్లా సీఈఓ బాధ్యతల నుంచి ఎలాన్ మస్క్ ను తప్పించాలని కంపెనీ బోర్డు భావిస్తోందని అంటున్నారు. అయితే... ఈ కథనాలపై ఎలాన్ మస్క్ తాజాగా స్పందించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మీడియా కథనాలను ఎక్స్ వేదికగా ఖండించారు. తప్పుడు కథనాలు ప్రచురిస్తూ, పత్రిక విలువల ఉల్లంఘనలకు పాల్పడుతోందని మండిపడ్డారు.
కాగా... టెస్లా ప్రస్తుత ఏడాది మొదటి త్రైమాసిక ఫలితాల్లో పెద్ద ఎత్తున నష్టాల్ని మూటగట్టుకుంది! ఇందులో భాగంగా... లాభంలో సుమారు 71 శాతం క్షీణత నమోదు చేసుకుంది. దీనికి డోజ్ సారథి కారణమని టెస్లా కంపెనీ బోర్డు సభ్యులు భావిస్తున్నారని అంటున్నారు.

# పాక్ ను కన్ఫ్యూజ్ చేసి కొట్టే ప్లాన్ ఈడబ్ల్యూ'లను మొహరించిన భారత్



**పాకిస్థాన్ :**ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి అనంతరం భారత్ పాక్ మధ్య పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో భారత్ ఇప్పటికే దౌత్యపరమైన షా కులు ఇచ్చింది. ఈ సమయంలో పాక్ తన గగనతలాన్ని మూ సివేసింది. ఈ నేపథ్యంలో.. పాక్ రవాణా, సైనిక, పౌర విమా నాలకు భారత్ నోటీస్ ఎయిర్ మన్ జారీ చేసింది.దీంతో... పాకిస్థాన్ విమానాలు చైనా, శ్రీలంక గగనతలాల మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. దీంతో.. పాక్ ఎయిర్ లైన్స్ పై పెద్ద ఎత్తున ఆర్థిక భారం పడుతుందని అంటున్నారు. మరోపక్క పాకిస్థాన్ మిలటరీ విమానాల లక్ష్యాలను గుర్తించేందుకు వీలులేకుండా భారత్ ఈడబ్ల్యూ వ్యవస్థలను సరిహద్దుల్లో మొహరించింది. ఇది పాక్ కు బిగ్ స్ట్రోక్ అనే చెప్పాలి!అవును... పాక్ మిలటరీ విమానాలు తమ లక్ష్యాలను గుర్తించేందుకు ఏమాత్రం వీలులేకుండా ఎలక్ట్రానిక్ వార్ ఫేర్ (ఈడబ్ల్యూ) వ్యవస్థలను సరిహద్దుల్లో మొహరించింది భారత్. పాకిస్థాన్ వినియోగించే గ్లోబల్ నేవిగేషన్ శాటిలైట్ సిస్టమ్ సిగ్నల్స్ ను ఈ వ్యవస్థ బలంగా అడ్డుకుంటుంది. దీంతో... భారత్ లో లక్ష్యాలను గుర్తించడంలో పాక్ తీవ్ర గందరగోళానికి గురవుతుంది.సెంటర్ ఫర్ ల్యాండ్ వార్ ఫేర్ స్టడీస్ 2024 లెక్కల ప్రకారం భారత్ వద్ద ఎలక్ట్రానిక్ వార్ ఫేర్ వంటి వ్యవస్థలు సుమారు 50 వరకూ ఉండగా... పాక్ వద్ద సొంతంగా తయారు చేసుకొన్న ఎలక్ట్రానిక్ వార్ ఫేర్ వ్యవస్థలు లేవు. అందువల్ల చైనా తయారుచేసిన ఈడబ్ల్యూ సిస్టం లను, కమర్షియల్ జామర్లను వాడుతోంది.కాగా... పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం తమపై 36 గంటల్లో దాడి చేయవచ్చని పాకిస్థాన్ బుధవారం తెలిపిన సంగతి తెలిసిందే. దీనిపై తమవద్ద కచ్చితమైన నిఘా సమచారం ఉం దని అంటోంది. మరోపక్క.. సమయం గడిచే కొద్దీ ఇరు దేశాల మధ్య ఘర్షణ వాతావారణం అధిక మవు తోందని పాక్ రక్షణ మంత్రి ఖవాజా అసిఫ్ తెలిపారు.మరోపక్క పహల్గాం ఉగ్ర దాడికి ఎక్కడ, ఎప్పుడు, ఎలా ప్రతీకారం తీర్చుకోవాలో నిర్ణయి ంచుకునే స్వేచ్ఛను సైన్యానికే మారింది.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు చిరునామా పోతిరెడ్డిపల్లి గ్రామం



**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:**సిద్ధిపేట జిల్లా చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డి పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల విడుదలలో 100% పాసై విద్యార్థులు వారి ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా పోతిరెడ్డిపల్లి గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను పాఠశాలలో శాలువాలు కప్పి ఘణనీయంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామంలో ఉన్న విద్యార్థులకు చదువు, సంస్కారం నేర్పటంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకే సాధ్యమైందని,వారి ద్వారానే పోతిరెడ్డిపల్లి గ్రామం లోని విద్యార్థులు 100% ఘనవిజయాన్ని సాధించారని అన్నాడు.రాబోయే రోజుల్లో కూడా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తేనే వారికి మానసికంగా ఎటువంటి ఒత్తిడి ఉండకుండా వారిలో సృజనాత్మకత పెరిగేందుకు దోహదపడుతుందని ప్రజలంతా గమనించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రజలకు తెలిపాడు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్తులు లింగంపల్లి బాబు,కొక్కొండ వినోద్, బందెల్లి రవి,తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

### కార్మికులకు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడుముస్త్యాల నాగేశ్వరరావు కార్యదర్శి బూరగొని తిరుపతి గౌడ్





**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:**మేడే సందర్భంగాజనగామ నియోజకవర్గ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డాక్టర్.పల్లారాజేశ్వర్ రెడ్డి ఆదేశాను సారం చేర్యాల పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద,BRTU నాయకులు ముస్త్యాల గణేష్ జెండాను ఎగరవేశారు మరియు పెద్ద చెరువు కట్ట వద్ద హమాలీ సంఘం BRTU నాయకులు పూర్మ వెంకట్ రెడ్డి జెండాను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నరసయ్య , పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకు గారి స్వరూప రాణి శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లో లో లీడర్ మంగోల్ చంటి,మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ ,పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, సిపిఐ నాయకులు అందే అశోక్,యూత్ ఇన్చార్జి శివ గారి అంజయ్య,పార్టీ కార్యవర్గం అనుబంధ కమిటీల నాయకులు,కార్మిక సంఘం నాయకులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

# శాంతి చర్చలు జరపాలి

### 139 వ మేడే సందర్భంగా ఆపరేషన్ కగారును ఎత్తివేసి, ఆదివాసుల జీవించే హక్కును పరిరక్షించాలని ఐ.ఎఫ్.టి.యు. డిమాండ్.




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్:**మే-1 నుండి 30 వరకు మధ్యభారతంలో జరుగుతున్న మారణహెూమ నివాణకు కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ, ఎర్రజెండాలు ఏగురవేయాలని ఇఫ్టూ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో బాగంగా స్థానిక బాలాజీనగర్, కేసీఆర్ కూరగాయల మార్కెట్ వద్ద మేడే అరుణ పథాకాన్ని పిఓడబ్ల్యూ(విముక్తి) ఎం.పుణ్యవతి, ముస్లిం వెల్ఫేర్ కమిటీ మహ్మద్ పాషామియా సంయుక్తంగా కలిసి ఆవిష్కరించారు. 2025, మే-1, గురువారంరోజు ఎం.పుణ్యవతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇఫ్టూ షేక్ షావలి, బడిగే వెంకటేష్, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, ముస్లిం కమిటీ టి.కాలేషా, టివిఐవి మబ్బుబాలు, రవీందర్, ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్యా మహ్మద్ రషీద్ ద్రావిడ తదితరులు ప్రసంగిస్తూ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని, 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా మార్చిన చట్టాన్ని రద్దు, కనీస వేతనం 28 వేలు, స్త్రీ-పురుషులకు సమాన పనికి సమాన వేతనం లాంటి తదితర డిమాండ్ల సాధనకు ఉద్యమించాలని కోరారు. తిండికి, బట్టకు, గుడ్డకు నోచుకోని నిరుపేద సామాన్య ప్రజానీకం మేడే కార్మికవర్గం అందించిన పోరాట స్ఫూర్తితో వర్గపోరాటాల ద్వారానే ప్రజల మౌళిక సమస్యలు పరిష్కారం అవుతాయనే విషయాన్ని గ్రహించి, కార్మిక, కర్షక, విద్యార్థి, మేదావులతో కలిసి సంఘటితంగా ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని విజ్ఞప్తి చేశారు. శోహేల్, సైయద్, గౌస్, సత్తార్, కైసర్, చంద్రమ్మ, స్వరూప పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ఏడాదిలో 175 కోర్సులు పూర్తి ఏపీలో

## పదోతరగతి బాలిక ప్రతిభ

**విశాఖపట్నం:**సాధారణంగా స్కూల్ అయి పోగానే విద్యార్థులు హెూం వర్క్ పూర్తి చేసి, బ్యాగ్ ఓ పక్కన పడేసి ఆటలకు పరుగుతీస్తారనే సంగతి తెలిసిందే! చాలా మంది ఆల్ మోస్ట్ పదో తరగతి వరకూ ఇలానే చేస్తారని చెప్పొచ్చు. అయితే.. ఇప్పుడు చెప్పుకోబోయే విద్యార్థిని అందుకు పూర్తి భిన్నం. స్కూల్ ముగిసిన తర్వాత అక్కడే ఉండి ఆన్ లైన్ లో 175 కోర్సులు పూర్తి చేసింది.అవును... పదో తరగతిలోకి ఎంటర్ అయితే దాదాపు పిల్లలంతా చదవడం, పరీక్షలు రాయడం, అత్యధిక మార్కులు తెచ్చుకోవడంపైనే దృష్టి సారిస్తారు! అయితే... ఈ విద్యార్థిని మాత్రం అంతకు మించిన ఆలోచన చేసింది. రెగ్యులర్ క్లాసులకు అటెండ్ అవుతూనే.. ఖాళీ సమయాల్లో 175 సర్టిఫికెట్ కోర్సులు పూర్తి చేసింది. అది కూడా ఏడాది వ్యవధిలో కావడం గమనార్హం.ఆ విద్యార్థిని పేరు బండారు ప్రవల్లిక. విశాఖపట్నం జిల్లా భీమిలిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 10వ తరగతి పూర్తి చేసింది. ఈ సమయంలో టైం మేనేజ్ మెంట్, ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్ వేర్, హార్డ్ వేర్, డ్రోన్, రోబోటిక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇలా 175 కోర్సులు పూర్తి చెసింది. ఒక్కో కోర్సు నేర్చుకోవడానికి మూడు గంటల నుంచి ఒక రోజు సమయం పట్టేదని చెబుతోంది.ఇదే సమయంలో... పదోతరగతి బోర్డు పరీక్షల్లో 600కి 557 మార్కులు సాధించింది. అలా అని ఆమె ప్రతిభ అంతా విద్యలోనే అనుకుంటే పొరపాటే... ఆటల్లోనూ ఆమె అలానే రాణిస్తోంది. ఇందులో భాగంగా.. స్కూల్ క్రికెట్ జట్టుకు వైస్ కెప్టెన్ గా ఉంటూ.. రాష్ట్ర స్థాయిలో పతకాలను కూడా గెలుచుకుంది.అదేవిధంగా... ప్రవల్లిక నుంచి ప్రేరణ పొందిన మరికొంతమంది విద్యార్థులు 100కి పైగా కోర్సులను పూర్తి చేశారు.